## క్లుప్తంగా

### విరాళం



**గోవిందరావుపేట:** మండలంలోని నేతాజీనగర్ తండాలో హనుమాన్ గుడి నిర్మాణం చేపడుతున్నారు. ఈ ఆలయ నిర్మాణానికి కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పాలడుగు వెంకటకృష్ణ ఆధ్వర్యంలో నాయకురాలు భూక్య సుమలత రూ.10 వేల విరాళాన్ని తండావాసులకు అందజేశారు. లింగారెడ్డి, యాదగిరి, కృష్ణ, శ్రీనివాస్, కిరణ్, దుర్గారావు, శాంత, పున్నం, బద్దు, రాజశేకర్, వెంకటి, బాలు, వీర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

### సబ్‌స్టేషన్‌లో మరమ్మతులు



**వాజేడు:** మండల కేంద్రంలోని స్థానిక విద్యుత్ సబ్‌స్టేషన్‌లో శనివారం మరమ్మతు పనులను చేశారు. సబ్ స్టేషన్ నుంచి విద్యుత్ సరఫరాను చేసే ఫీడర్లకు సంబంధించిన బ్రేకర్లను మార్చారు. గతంలో ఏర్పాటు చేసిన బ్రేకర్లు మరమ్మతులకు గురి కావడంతో వాటి స్థానంలో కొత్త వాటిని ఏఈ అర్షద్‌అహ్మద్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు.

### విద్యావ్యవస్థ పరిరక్షణకు కృషి

ఏటూరునాగారం: ఏజెన్సీ ప్రాతంలో విద్యావ్యవస్థ పరిరక్షణకు కృషి చేయాలని టీపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లె నాగరాజు, హెచ్ఆర్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బాదావత్ రాజు, తుడుందెబ్బరాష్ట్ర అధ్యక్షుడు మైపతి అరుణ్ కుమార్ తెలిపారు. శనివారం మండల కేంద్రంలోని జిలా పరిషత్ పాఠశాలలో ఏజెన్సీ ప్రాంతంలో విద్యారక్షణ, ప్రభుత్వ విధానాలు అనే అంశంపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏజెన్సీలో విద్య పరిరక్షణకు ప్రభుత్వాలు ప్రణాళిక బద్ధంగా వ్యవహరించడం లేదని అన్నారు. పొదెం కృష్ణ ప్రసాద్, టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఉప్పస్వామి, ఎస్సీ, ఎస్టీ సంఘం జిల్లా అధ్యక్షుడు బాబురావు, ఎంఈఓ బాబురావు ఉన్నారు.

### రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

**కాటారం:** మండలంలోని బయ్యారం క్రాస్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందారు. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కాటారం మండల కేంద్రానికి చెందిన వస్తం ఉప్పలయ్య వంట సామాగ్రి విక్రయిస్తుంటాడు. ఈ క్రమంలో ఉప్పలయ్య (60) శనివారం ద్విచక్ర వాహనంపై కొత్తపల్లికి వెళ్లి వస్తుండగా జాతీయ రహదారిపై బయ్యారం క్రాస్ సమీపంలో హనుమకొండ నుంచి కాటారం వైపుగా వస్తున్న కారు వెనక నుంచి ఢీకొట్టింది. ఉప్పలయ్య తలకు తీవ్ర గాయాలవగా స్థానికులు 108 అంబులెన్స్‌కు సమాచారం అందించి భూపాలపల్లి ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రికి తరలించారు. అక్కడి నుంచి ఎంజీఎంకు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిపారు.

**కారుబోల్తా.. నలుగురికి తీవ్రగాయాలు**

మహాముత్తారం మండలం యామన్‌పల్లి సమీపంలో మేడారం వెళ్లే రోడ్డుపై శనివారం తెల్లవారుజామున కారు అదుపుతప్పి రోడ్డు పక్కకు దూసుకుపోయిన సంఘటనలో నలుగురు తీవ్రగాయాల పాలయ్యారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గోదావరిఖనికి చెందిన విజయ్‌కుమార్, అశోక్, శేఖర్, రాంరెడ్డి కారులో మేడారం వెళ్తున్నారు. యామన్‌పల్లి మలుపు వద్ద కారు అదుపుతప్పి రోడ్డు పక్కకి దూసుకుపోయింది. ఒక్కసారిగా కారు దూసుకుపోయి మట్టి కుప్పను ఢీ కొట్టడంతో అందులో ప్రయాణిస్తున్న నలుగురికి తీవ్రగాయాలయ్యాయి. గమనించిన స్థానికులు 108కి సమాచారం అందించగా చికిత్స నిమిత్తం భూపాలపల్లి ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రికి తరలించారు. అందులో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిసింది.

# అధ్వానంగా నందనవనం పార్కు



మందుసీసాలతో నిండిన నందన వనం పార్కు



పిచ్చి మొక్కల మధ్య ఉన్న పిల్లల ఆట వస్తువులు

**పిచ్చి మొక్కలతో నిండిన పార్కు**
- మందుబాబులకు అడ్డాగా మారిన వైనం
- పట్టించుకోని అధికారులు

**వెంకటాపురం(కె):** మండల కేంద్రంలోని రంగరాజాపురం కాలనీ సమీపంలో పచ్చని చెట్ల మధ్య రెండు హెక్టర్ల విస్తీర్ణంలో అటవీ శాఖ అధికారులు రూ.ఐదు లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన నందన వనం పిల్లల పార్కు అధ్వానంగా ఉంది. 2018లో అటవీ శాఖ అధికారులు గ్రామస్తులు, పిల్లాలు, పెద్దలు సేద తీరటంతో పాటు సాయంత్రం పూట ఆహ్లాదకర వాతావరణంను ఆస్వాదించాలని నందనవనం పిల్లల పార్కును ఏర్పాటు చేశారు. కాని పార్కును పట్టించుకునే నాథుడే లేకపోవడంతో నిరుపయోగంగా మారింది.

**పిచ్చి చెట్ల మధ్య ఆట వస్తువులు**

పార్కులో సాయంత్రం పూట చిన్నారులు ఆడుకునేందుకు ఏర్పాటు చేసిన జారుడు బల్ల, ఉయ్యాలలు, తదితర ఆట వస్తువులు పచ్చి చెట్ల మధ్య దర్శనమిస్తున్నాయి.



నిరుపయోగంగా మారిన జారుడు బల్ల

పార్కులో ఉన్న చెత్త చెదారాన్ని, పిచ్చి మొక్కలను తొలగించక పోవటంతో ఆటవస్తువులు పాడైపోతున్నాయి. పార్కులో కూర్చోని సేద తీరేందుకు ఏర్పాటు చేసిన బల్లలు సైతం విరిగిపోయాయి.

**అసాంఘిక కార్యక్రమాలకు నిలయంగా..**

పిల్లల కోసం ఏర్పాటు చేసిన పార్కును అటవీశాఖ అధికారులు పట్టించుకోక పోవడంతో మందు బాబులకు అడ్డాగా మారింది. అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారడంతో గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు పార్కుపై దృష్టి సారించి వినియోగంలోకి తీసుకురావాలని కోరుతున్నారు.

**పిచ్చి మొక్కలను తొలగించాలి**



అటవీశాఖ అధికారులు ఏర్పాటు చేసిన నందనవనం పిల్లాల పార్కుపై అధికారులు దృష్టి సారించాలి. పార్కులో ఉన్న చెత్తాచెదారం, పిచ్చి మొక్కలను తొలగించాలి. పార్కులో ఆహ్లాదకర వాతావరణం నేలకోనేలా చర్యలు చేపట్టాలి.

\- కట్ల నర్సింహాచారి

## గ్రామస్తులంతా ఐకమత్యంగా ఉండాలి



కొడిశాల గ్రామస్తులతో మాట్లాడుతున్న సీఐ రవీందర్

- పస్రా సీఐ రవీందర్

**ఎస్ఎస్‌తాడ్వాయి:** గ్రామస్తులందరూ ఐకమత్యంగా ఉండి సమస్యలను పరిష్కరించుకోవాలని పస్రా సీఐ రవీందర్ అన్నారు. శనివారం మండలంలోని కొడిశాలలో గ్రామస్తులతో పస్రా సీఐ రవీందర్, తాడ్వాయి ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి కమ్యూనిటీ పోలీసింగ్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ రవీందర్ గ్రామస్తులతో మాట్లాడుతూ.. భూ సమస్యలు కాని ఇతర సమస్యలు ఉన్న వివాదాలకు పోకుండా గ్రామస్తులు కూర్చొని సమస్యలను సామరస్యంగా పరిష్కరించుకోవాలని సూచించారు.. తగదాలు పెట్టుకుని కేసుల్లో ఇరుక్కోవద్దన్నారు. పోక్సో చట్టంపై అవగాహన కల్పించాలన్నారు. అనంతరం కొడిశాల సమీపంలోని గొత్తికోయగూడెంలో కార్డెన్‌సెర్చ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు



ఎస్ఎస్ తాడ్వాయి: జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న సురేశ్‌బాబు



గోవిందరావుపేట: పస్రాలో..

**ఎస్ఎస్‌తాడ్వాయి:** మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఇన్‌చార్జ్ తహసీల్దార్ సురేశ్‌బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐలు సాంబయ్య, సునీల్‌కుమార్, సిబ్బంది ప్రవీణ్, నాగారాజు, వినోద్, రాజు పాల్గొన్నారు.

**గోవిందరావుపేట:** పస్రా చౌరస్తాలో డాక్టర్ బాబు జగ్జీవన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండలంలోని పస్రా గ్రామంలో ఎంఎస్పీ మండల అధ్యక్షుడు పసుల భద్ర అధ్యక్షతన డాక్టర్ బాబు జగ్జీవన్ రాం జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా ఎమ్మెస్పీ జాతీయ నాయకుడు ఇరుగు పైడి, జిల్లా అధ్యక్షుడు మడిపెల్లి శ్యాంబాబు, ఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు పేరాల బలరాం హాజరై జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. శ్రీను, ప్రవీణ్, దుర్గారావు, యాకుబ్, సాంబయ్య, అనిల్, శేఖర్, బన్నీ, కన్నా పాల్గొన్నారు.

### పనులు ప్రారంభం

**మంగపేట:** మండలంలోని కత్తిగూడెంలో రూ.22 లక్షలతో నిర్మిస్తున్న సీసీరోడ్ల, సైడ్ డ్రైనేజీ నిర్మాణ పనులను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మైల జయరాంరెడ్డి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మంత్రి సీతక్క మండలంలోని ఎస్సీ, ఎస్టీ గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి పనులకు చేపట్టేందుకు మండలానికి రూ.3.60 కోట్లు నిధులను మంజూరు చేయించిందన్నారు. మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు మంత్రి ప్రత్యేక కృషి చేస్తుందన్నారు. యానయ్య, వల్లెపల్లి శివయ్య, సున్నం ఆనందం, పల్లికొండ యాదగిరి పాల్గొన్నారు.

## మోదీ హయాంలో దేశం అగ్రగామి



సమావేశంలో మాట్లాడుతున్న సునీల్‌రెడ్డి

**కాటారం:** ప్రధాని నరేంద్రమోదీ ఆధ్వర్యంలో దేశం అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలుస్తుందని బీజేపీ పెద్దపల్లి జిల్లా మాజీ అధ్యక్షుడు చంద్రుపట్ల సునీల్ రెడ్డి, రాష్ట్ర నాయకుడు చల్ల నారాయణరెడ్డి అన్నారు. మండల కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. ప్రపంచ దేశాలతో పోటీపడుతూ భారత దేశాన్ని మూడో స్థానంలో నిలిపిన ఘనత ప్రధాని మోదీకి దక్కుతుందన్నారు. భారతదేశ రాజ్యాంగాన్ని అనుసరిస్తూ భవిష్యత్ తరాలు సైతం తలెత్తుకునే విధంగా నిబద్ధతతో బీజేపీ, నరేంద్రమోదీ దేశాన్ని పాలిస్తున్నారని అన్నారు. అంతేకాకుండా దేశ ప్రజల సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా అనేక పథకాలకు బీజేపీ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. కేంద్ర ప్రభుత్వం పేద ప్రజలకు సన్నబియ్యం అందజేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం తాము అందజేస్తున్నట్లు చెప్పుకుంటూ హంగూ ఆర్భాటాలు చేయడం హాస్యాస్పదకం అన్నారు. ఈ సమావేశంలో మండల అధ్యక్షుడు పాగె రంజిత్‌కుమార్, మేడిపల్లి పూర్ణచందర్, రాంశెట్టి మనోజ్, బండ శ్రీకాంత్, బొమ్మన భాస్కర్‌రెడ్డి, దుర్గం తిరుపతి, పిలుమర్రి సంపత్, బండం మల్లారెడ్డి, ఆత్మకూరి స్వామియాద్, తదితరులు పాల్గొన్నారు.

### నియామకం

**భూపాలపల్లి అర్బన్:** తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్(టీఎస్‌జేయూఐ) జిల్లా ఉపాధ్యక్షుడిగా మొహమ్మద్ వలీని నియమించినట్లు యూనియన్ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి పావుశెట్టి శ్రీనివాస్ తెలిపారు. ఈ మేరకు శనివారం జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎడ్ల సంతోష్, రవీందర్ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు రవీందర్, చంద్రమౌళి, జగన్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



చెక్కులు అందజేస్తున్న నాయకులు

**ఏటూరునాగారం:** మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసినట్లు కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు చిటమట రఘు తెలిపారు. శనివారం మండల కేంద్రంలో బాధితులకు చెక్కులను అందజేశారు. ఆయూబ్, ఖలీల్, దేవేందర్, వసంత శ్రీనివాస్, లాల య్య, ఎల్లయ్య, శ్రీనివాస్, అక్షిత్, చేల వినయ్, కర్నె సత్యం, రవి, సలీం, న వీన్, లక్కి, తిరుపతి, తరుణ్, రమేష్, సర్దార్, భరత్, సుదర్శన్ పాల్గొన్నారు.

### కొనసాగుతున్న పాదయాత్ర

**భూపాలపల్లి రూరల్:** కేంద్రంలో బీజేపీ రాజ్యాంగ ఉల్లంఘునకు పాల్పడుతూ, మహనీయులను కించపరుస్తున్నారని ఆరోపిస్తూ... భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని కాసీంపల్లి గ్రామంలో చేపట్టిన జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ పాదయాత్ర శనివారం నాటికి మూడో రోజుకు చేరుకుంది. పార్టీ పట్టణ అధ్యక్షుడు దేవన్, నాయకులు జోగుల సమ్మయ్య, పెరుమాండ్ల తిరుపతి, రవీందర్ గౌడ్, కురిమిళ్ల రజిత శ్రీను, తాటి అశోక్, శ్యామ్, స్వామి, బండారి రవీందర్, నాగపురి సమ్మయ్యతో పాటు తదితరులు పాల్గొన్నారు.

### గుడుంబా కట్టడికి ప్రత్యేక చర్యలు

**కాటారం:** కాటారం ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో గల కాటారం, మహాముత్తారం, మహదేవపూర్, మల్హర్, పలిమెల మండలాల్లో గుడుంబా తయారీ, రవాణా కట్టడికి పకడ్బంది చర్యలు తీసుకుంటున్నట్లు ఎక్సైజ్ ఇన్‌చార్జ్ సీఐ బాదావత్ కిష్టయ్య తెలిపారు. మండల కేంద్రంలో ఎక్సైజ్ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. గుడుంబా తయారీకి వినియోగించే ముడిసరుకుల సేకరణ, రవాణా, అమ్మకాలపై నిఘా ఉంచి నియంత్రిస్తున్నట్లు తెలిపారు. గుడుంబా నిర్మూలనలో ప్రజల సహకారం ఎంతో అవసరం అన్నారు.

## ముస్తాబైన రామాలయాలు



వాజేడులోని రామాలయం



పేరూరులో ఏర్పాట్లు చేస్తున్న నిర్వాహకులు

**వాజేడు:** శ్రీరామ నవమి వేడుకల కోసం మండలంలోని రామాలయాలను కమిటీ సభ్యులు, నిర్వాహకులు, భక్తులు ముస్తాబు చేశారు. నేడు(ఆదివారం) అంగరంగ వైభవంగా సీతారాముల కల్యాణ మహోత్సవం నిర్వహించనున్నారు. కల్యాణ మహోత్సవానికి వచ్చే భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేశారు. మండలంలోని వాజేడు, చీకుపల్లి, పేరూరు, చంద్రుపట్ల, శ్రీరాంనగర్, మొ రుమూరు, పెద్ద గొల్లగూడెం, జగన్నాథపురం, ఏడ్జర్లపల్లిల్లో శ్రీరామ నవమి వేడుకలను నిర్వహిస్తున్నారు.

## రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

- సీపీఎం మండల కార్యదర్శి సోమ మల్లారెడ్డి



మాట్లాడుతున్న మల్లారెడ్డి

**గోవిందరావుపేట:** వర్షాలతో మండలంలో పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఎం మండల కార్యదర్శి సోమ మల్లారెడ్డి అన్నారు. పస్రాలోని పార్టీ కార్యాలయంలో శనివారం గుండు రామస్వామి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మల్లారెడ్డి హాజరై మాట్లాడారు. మండలంలోని గాంధీనగర్, మొద్దులగూడెం, అమృతండా, చంద్రుతండా, బాలాజీ నగర్, లక్ష్మీపురం, కర్లపల్లి, గోవిందరావుపేట, చల్వాయి, దుంపెల్లిగూడెం, బుస్సాపూర్ గ్రామాల్లో గుండ్లవాగు, లక్నవరం ప్రాజెక్ట్ కింద వేసిన వరి పూర్తిగా నేల కొరిగాయన్నారు. పొట్టకొచ్చిన పంటలు వర్షంతో పూర్తిగా దెబ్బతిన్నాయని అన్నారు. ఒక్కొక్క ఎకరానికి రూ.30 నుంచి 40 వేల వరకు రైతులు పెట్టుబడి పెట్టారని తెలిపారు. మండల కమిటీ నాయకులు సూర్యనారాయణ, మహేష్, నాగరాజు, ఉపేంద్ర చారి, సారయ్య, ఐలయ్య, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విగ్రహాల ప్రతిష్ఠాపనకు భూమిపూజ



భూమిపూజలో పాల్గొన్న వీరయ్య, నాయకులు

**మంగపేట:** మండల కేంద్రంలోని అంబేద్కర్ భవన్, కొమురం భీం విగ్రహం పక్కన జగ్జీవన్ రామ్, డాక్టర్ బీఆర్‌అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ఠాపనకు ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుగ్గిళ్ల సురేష్, పరికి శ్రీనివాస్ ఆధ్వర్యంలో శనివారం భూమి పూజ చేశారు. మండల కేంద్రంలో నిర్వహించిన బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి కార్యక్రమానికి మన్యసీమ పరిరక్షణ సమితి డోలు దెబ్బ వ్యవస్థాపకుడు గొప్ప వీరయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమం అనంతరం జగ్జీవన్‌రామ్, అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ఠ కోసం నిర్వహించిన భూమి పూజా కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు వైకుంఠం, కుడుముల లక్ష్మీనారాయణ, తాటి నాగరాజు, చాద మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## క్రీడల్లో గెలుపోటములు సహజం

- కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ముకిరాల మధువంశీకృష్ణ



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న మధువంశీకృష్ణ

**చిట్యాల:** క్రీడల్లో గెలుపోటములు సహజమని కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ముకిరాల మధు వంశీకృష్ణ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని పీఏసీఎస్ ఆవరణంలో సీసీపీఎల్–3 జిల్లా స్థాయి క్రికెట్ క్రీడోత్సవాలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. క్రీడల్లో ఓటమి చెందిన క్రీడాకారులు మరోసారి గెలిచేందుకు కష్టపడాలని అన్నారు. ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ప్రోత్సాహంతో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. మొదటి బహుమతి రూ.లక్ష, రెండవ బహుమతి రూ.50వేలు ప్రదానం చేయడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు చిలుకల రాయకొమురు, గందరి రవీందర్, కొత్తపెల్లి రాము, సీసీపీఎల్–3 నిర్వాహకులు ఇరుకులపాటి వినయ్‌కుమార్, క్రీడాకారులు పాల్గొన్నారు.



# సన్న బియ్యం పంపిణీ దేశానికే ఆదర్శం



భూపాలపల్లి రూరల్: బియ్యం పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే సత్యనారాయణరావు



రేగొండ: బియ్యం పంపిణీ చేస్తున్న మనోహర్ రావు

- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

**భూపాలపల్లి రూరల్:** దేశంలోనే ఆదర్శనీయ పథకం.. సన్న బియ్యం పంపిణీ అని ఎమ్మెల్యే సత్యనారాయణరావు అన్నారు. శనివారం సాయంత్రం భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 9, 10వ వార్డులైన పుల్లూరురామయ్యపల్లిలో ఎమ్మెల్యే రేషన్ లబ్ధిదారులకు సన్న బియ్యాన్ని పంపిణీ చేసి మాట్లాడారు. దొడ్డు బియ్యం పంపిణీలో జరుగుతున్న అక్రమాలను అరికట్టడంతోపాటు, పేదలకు సన్న బియ్యం అందించాలనే ఆలోచనతో ప్రజాప్రభుత్వం ఉందని తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఇబ్బందిగా ఉన్నా, సంక్షేమ పథకాలు అమలు చేస్తూ పారదర్శక పాలన అందిస్తున్నట్లు తెలిపారు. ఈనెల 26వన భూపాలపల్లిలో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

**మల్హర్‌లో..**

**మల్హర్:** నిరుపేదలకు ఉచితంగా సన్నబియ్యం పంపిణీ చేయడం చారిత్రాత్మక నిర్ణయమని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎస్సీసెల్ చైర్మన్ దండు రమేశ్ అన్నారు. శనివారం మండలంలోని తాడిచర్ల రేషన్ డీలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి రమేశ్ సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు కేసారపు చంద్రయ్య, ప్యాక్స్ డైరెక్టర్ తిరుపతి రావు, అశోక్ రావు, తిర్రి సమ్మయ్య, ఇందారపు చంద్రయ్య, కుంట సదానందం, ఆకుల శ్రీనివాస్, రావుల ఆంజనేయులు, రాజు, ఉదయ్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

**రేగొండ:** మండలంలోని నారాయణపూరం గ్రామంలో కాంగ్రెస్ జిల్లా నాయకుడు మనోహర్‌రావు శనివారం సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రేషన్ దుకాణాల్లో సన్న బియ్యం పంపిణీ దేశంలోనే ప్రథమమన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకుడు బొజ్జం రవి, మండల యూత్ అధ్యక్షుడు కోయిల క్రాంతి, గ్రామ కమిటీ అధ్యక్షుడు కొత్తకొండ సమ్మయ్య పాల్గొన్నారు.